# డెడ్ కేపిటల్

బీనాదేవి

"గొడ్డయినా మనిషిని నమ్ముతుందికాని, ఈ సుందరమ్మ తల్లిమాత్రం దేవుడితోసహా ఎవర్నీ నమ్మదు. వా తల్లి ఏ ముహూర్తాన పుట్టిందోకాని" అన్నది మావారి కామన్ కంప్లయింట్.

అది గొడ్డు కాబట్టే నమ్ముతుంది.

ఇంతకీ నా నమ్మకంతోను, అపనమ్మకంతోగాని ఆ యన కేం సంబంధం లేదు ఆయన నమ్మకానికి కాలమానం ఒకటే. "గురూగారూ" అన్న ప్రతి ప్రాణినీ ఆయన తన శిష్యకోటిలో చేర్చేసుకుంటారు. ప్రతి శిష్యుణ్ని ఆయన నమ్ముతారు.

అందరికి భక్తులంతా ఒకటి కానో కాదో గాని నా పతి దేవుడికి మాత్రం అంతా ఒకటి కాదు

అతి ముఖ్యులు, అముఖ్యులు, ముఖులు యిలా రకరకాలు. అందులో ప్రమోషను, డిప్రమోషను కూడా వుంటాయి.

నిజానికి మావారి శిష్య పరమాణువుల్ని నేనంతగా పట్టించుకోను. వాళ్ళూ నన్ను పట్టించుకోరు. ఏదో గురుపత్నిగా ఓ నమస్కారం పారేస్తారు అంతే అయితే ఒక్క సంగీతరావంటే మాత్రం నాకెందుకో.

అతను నన్నెప్పుడూ అగౌరవ పరచలేదు సరికదా అందరికంటే ఓ నమస్కారం ఎక్కువే పెడతాడు. పైగా అప్పుడప్పుడు "మీరు చాలా బాగా వంట చేస్తారనీ, "మీ వంట అమోఘం" అనీ పొగుడుతాడు కూడా. అయినా అతనంటే నాకెందుకో అంత సదభిప్రాయం లేదు. దానిక్కారణం బహుశా అతను మా వారికి పక్కా వాయిద్యం అవడం వల్లనేమో

"అబ్బ! గురూగారూ! అదిరిపోయిందనుకోండి. యీ పెన్సిలు ఎక్కడ కొన్నారోగానీ ఓ డజను తేలేకపోయారా?" అన్నాడు మావారి దగ్గరున్న పెన్సిలు ముక్కచూసి

దానికి మావారు శంకరుడిలా పొంగిపోయి "ఆ....అదీ....ఢిల్లీలో పేప

"నీ మొహం. ఇల్లు పరమ డెడ్ కేపిటల్. యింటి మీద వచ్చే అద్దె, అప్పు చేసిన డబ్బుకి వడ్డీక్కూడా గిట్టదు యిల్లు కట్టడాలు ఎవరికనుకున్నావ్? బ్లాక్ మనీ మూలిగేవాళ్ళకి. మనక్కాదు" అని ఎప్పటి కప్పుడు కొట్టిపారేసే ఆయన అమాయకత్వానికి నవ్వాలో, తెలివితక్కువతనానికి తన్నాలో తెలీలేదు నాకు.

అసలు, కేపిటల్ అనేది వుంటేకదా- అది డెడ్, లైవ్ అయేది! ఎక్కడో అప్పు తెచ్చి కడతాం. ఆ యింటిమీద వచ్చే అద్దెతో ఆ అప్పుతీరి, మనం రిటైరయ్యే నాటికి యిల్లు మిగులుంది. అప్పుడు కేపిటల్ యిల్లు రూపంలో ఉంటుంది. కాని మావారితో ఆర్గుమెంటు చెప్పడం అంత బుద్ధితక్కువ మరోటిలేదు మరింక స్వంత యిల్లు అన్న మమకారం చంపేసుకున్నాను

సాధారణంగా మనుషుల అభిప్రాయాలు మారుతూనే ఉంటాయి. కాని మావారి విషయంలో మాత్రం ఆయనకొక ఖచ్చితమైన అభిప్రాయం అంటూ ఉండదు. "యథాశిష్యా తథాగురూ" అనక తప్పదు.

"చూడూ, సుబ్రమణ్యం చెప్పేడు. రోజూ పొద్దున్నే చెమ్చాడు తేనె గ్లాసుడు నీళ్ళలో కలిపి తాగితే చాలా మంచిదిట" అని గిరిజన్ స్టోర్సులో ఓ కిరసనాయిలు సీసాడు తేనె తెచ్చేరు ఓనాడు. తేవడమే కాకుండా పిల్లలందర్నీ తాగమని ఆర్డరు వేశేరు.

ఓ వారం అయేక "ఔనూ, అతనేంటి అలా చెప్పేడు? యివేళ సత్యనారాయణ

"నీ మొహం! ఇల్లు పరమ డెడ్ కేపిటల్. ఇంటిమీద వచ్చే అద్దె అప్పు చేసిన డబ్బు వడ్డీక్కూడా కిట్టదు. ఇల్లు కట్టడాలు బ్లాక్ మనీ మూలిగే వాళ్ళకి, మనక్కాదు."

చెప్పేడు తేనె హార్టుమీద దెబ్బ కొడుందిట నయం. వేగమే మేలుకున్నాం" అని ఆ మిగిలిన తేనె, పనిమనిషికో, పాలమనిషికో యిచ్చేశారు.

ఇది కేవలం ఉదాహరణ మాత్రమే.

అసలు సంగతి .. ....

ఆ వేళ సుబ్బారావు—అతన్ని మేము సైక్లోను సుబ్బారావు అంటాం. ఓసారి బ్రహ్మాండమైన తుఫానువచ్చి భూమీ, ఆకాశం బద్దలైపోతుంటే, సరిగ్గా ఆ టైములో వచ్చి తన ఉద్యోగం రికమండేషనుకోసం మావార్ని కారులో అదేదో ఊరు తీసుకెళ్ళేడు 'బతికుంటే కదటయ్యా ఉద్యోగం తుఫాను తగ్గేక వెళ్ళండి' అని మా నాన్న ఎంతచెప్పినా వినకుండా యిద్దరూ వెళ్ళేరు. వాళ్ళు తిరిగివచ్చేవరకు మాకెవరికీ మనశ్శాంతిలేదు. వాళ్ళారాత్రి ఎన్ని ఎడ్వంచర్లు చేశారో మా వారు యిప్పటికీ కథలుగా చెప్తూ వుంటారు. అదుగో అప్పటినుంచే అతన్ని మేం సైక్లోను సుబ్బారావు అంటాం. అతను వచ్చి "గురూగారూ, ఫలానా కాలనీలో యింకా కొన్ని స్థలాలు మిగిలిపోయేయి. మీరొకటి తీసుకోండి. యిల్లు వాళ్ళే కడతారు. అంతగా మనకి వద్దనుకుంటే యెప్పుడుపడితే అప్పుడే అమ్ముకోవచ్చును. ఎప్పుడు అమ్మినా మనం కట్టినదానికి ఓ రెండువేలు మెక్కువే వస్తుంది కాని, నష్టం వుండదు" అని సలహా యిచ్చేడు

మా వారికి ఆ సలహా నచ్చింది.

అమోఘంగా నచ్చింది

ఆ సలహా నచ్చడానిక్కారణం. ఒకటి ఆ సుబ్బారావు మా వారికి అతిముఖ్యుల్లో అతిముఖ్యుడు. రెండు : ఆ రెండు వేలు లాభం. ఆయనకి బిజినెస్ అంటే మహా యిష్టం. ఏ బిజినెస్‌కీ, ఆఖరికి కిళ్లీ బడ్డీకైనా సరిపోయే డబ్బు మా దగ్గర లేకపోవడం కేవలం మా అదృష్టం. లేకపోతే ఆయన ఎప్పుడో యీ మష్టి ఉద్యోగం మానేసి బ్రహ్మాండంగా బిజి

మెంటుకోవటం కొన్నాము. డెడ్ చీప్. రూపాయి పావలా. ఇది మీరు కావలిస్తే తీసుకోండి. నాకింకోటుంది" అని దాన్ని మాంత్రికుడు శిష్యుడికి మంత్రదండం యిస్తున్నంత జాగ్రత్తగా యిచ్చేరు. అతనూ అంత భక్తిగానూ అందుకున్నాడు దాన్ని.

దాని ధర మా వూళ్లో అర్ధ రూపాయి.

మరోసారి "అబ్బ! గురూగారూ! అంత వయసొచ్చినా ఏం కెపాసిటీ బాబూ మీది సోడా కూడా అడక్కుండా హాఫ్ బాటిల్ హూత్ అనిపించేశారు. మేమూ వున్నాం. ఎందుకూ? రెండో రౌండుకి ఆఫ్" అన్నాడు మందు గ్లాసులో సోడా వేసుకుంటూ.

అంతే మా వారిలో శంకరుడు శివమెత్తేడు. ఆ తరవాత మిగతా హాఫ్‌బాటిల్ గ్లాసుకూడా అడక్కుండా గడగడలాడించేరు అఫ్‌కోర్సు ఆ తరవాత రెండ్రోజులు మంచం దిగలేదు- అది వేరేసంగతి.

నాకెందుకో మనంచేసే ప్రతి ప... గిదేనాడన్ని నమ్మాలనిపించదు.

తల్లి- పిల్లలైనా. మొగుడు- పెళ్ళాని ...నా. ఆఖరికి యిద్దరు ఫ్రెండ్సైనా ...న్ని అభిప్రాయాలూ, అభిరుచులూ కలి...వు. కలవాలన్న రూలూలేదు. మరింక ...నం మాట్లాడిన ప్రతి మాటకి వన్స్‌మోర్ కొట్టి, చేసే ప్రతీపనీ శెభాష్ అనే ...ంటే నాకంత సదభిప్రాయం ...ండదు

సంగీతరావు ఈ కోవకే చెందుతాడని ... అంచనా. నా అంచనా తప్పుకాదనడానికి సాక్ష్యం....

ప్రతి ప్రాణి తిండి, గుడ్డ తరవాత కోరుకొనేది తలదాచుకోవడానికి ఓ గూడు. ప్రతి పక్షికీ ఓ స్వంత గూడుంటుంది. ప్రతి పాముకీ ఓ పుట్ట వుంటుంది.

అలాంటిది మనిషినైన నేను ఓ స్వంత ఇల్లు కోరుకొనడంలో తప్పులేదు. అసహజం అంతకన్నా కాదు. కాకపోతే మా వారికి ఇల్లంటె ఇష్టంలేదు.



నెస్ చేసి చివరకి మా కంగారికి కలిసి ఒకే చిప్ప యిచ్చేవారు.

ఇంతకీ యింట్లో వున్న వెండి. బంగారం. ఉగ్గుగిన్నె. ఉంగరంతోసహా అన్నీ అమ్మేసి ఓ స్థలం తీసుకున్నారు.

మనుషులమీదలాగే నాకు నా అదృష్టం మీదకూడా అట్టే నమ్మకంలేదు. అయినా అప్పుడప్పుడు మిరకిల్స్ జరగవా అనుకున్నాను. కాని నా విషయంలో ఏదీ శాశ్వతంకాదు అని మళ్ళీ రుజువవడానికి ఎంతోకాలం పట్టలేదు.

కట్టబోయే యింటిలో ఏఏ మొక్కలు వెయ్యాలో. ఎవరిగది ఎలా ఉండాలో మా పిల్లల ప్లాన్లు పూరవనేలేదు. ఈలోగా "మా యింజినీర్లు తప్పు ఎస్టిమేట్ చేశారు. మరో నాలుగు వేలు కట్టమని" సొసైటీ వాళ్ళు లవ్ లెటర్ రాశేరు.

దాంతో మా వారు "ఆ యింజనీర్లకి లెక్కలు రాకపోవడం మా తప్పా? పొట్టకోస్తే పదోఎక్కం కూడా లేని ప్రతివాడూ డొనేషన్లు కట్టి యింజనీర్లు అయిపోతే యిలాగే వుంటుంది." అని గెంతినా మొత్తానికి డబ్బు కట్టేసేరు.

"అమ్మయ్య" అనుకున్నాం నేను. పిల్లలు

ఇక్కడితో కథ అయిపోతే బాగుండేది. కాని అవలేదు ఓ ఏడాది తరవాత "యిదివరకు మేము మీ దగ్గర తీసుకున్న కంటె రేటు పెరిగేయి. అందువల్ల మరో అయిదువేలు కట్టమని" మరో లవ్‌లెటర్ రాశేరు సొసైటీ వాళ్ళు.

ఈసారి మా వారు శివతాండవం చేశేరు. "రేటు పెరిగేవరకూ ఏం చేస్తున్నారు వీళ్ళు? వీళ్ళ బాబ్బకానికి మేం ఖరీదు కట్టాలా? చస్తే కట్టం. అదీగాక యిప్పుడే నా వెంటనే కడతారన్న గ్యారంటీ ఏమిటి? యిలా ఆర్నెల్లకోసారి 'సే.తే' అంటే యెక్కడినించి తెసాం? అమ్మేస్తాను. పీడా వదిలిపోతుంది. డబ్బు

బేంకులో పారేస్తే వడ్డీ అయినా వస్తుంది" అన్నారు.

"అతనేదో తెలివితక్కువగా అంటున్నాడు కాని యిప్పుడు అ మాత్రం పే మరింక కొనలేరు. ఎలాగో తల తాకట్టు పెట్టయినాసరే ఆ డబ్బు కట్టేయండి" అని కొంతమంది స్నేహితులు నాకు రహస్యంగా సలహా యిచ్చేరు.

తల తాకట్టు పెట్టడానికి నాకేం అభ్యంతరం లేదుకాని, మావారి నిర్ణయం ఎవరు మార్చగలరు? ఆయన మూడ్ కోసం నేను వెయిట్‌చేసున్నాను ఈలోగా వాలేదు సంగీతరావు "గుహగారూ.... ఏంవిటి అమే స్తానంటున్నారట నిజమేనా? ఎలాగో తంటాలుపడి ఉంచేను కుంటే బావుంటుంది కదా... ఏవిటీ.... యీ గోల పడలేనంటున్నారా... అయితే నేను తీసుకుంటాను ఇంకెవరికీ మాట యివ్వకండి. నా యిల్లు మీది కాదా?" అంటూ.

మావారు తెగ సంతోషించేరు. సంతోషించి ఊరుకోలేదు. "చూడూ. నేను కట్టినంతే యియ్యి. ఏంవిటీ? వడ్డీనా? నేనేం మార్వాడీననుకుంటున్నావా? అసలు యియ్యి చాలు" అన్నారు.

నాకు నోట మాట రాలేదు.

"హి యీజ్ ఎ పెర్‌ఫెక్ట్ ఫూల్" అన్నారు. మా మంచికోరే కొందరు.

ఆ తరవాత ఓనాడు అతి సంతోషంగా వచ్చేరు "గుడ్ న్యూస్" అంటూ.

"ముందు మాంచి కాఫీ యియ్యి చెపాను" అన్నారు.

కాఫీ యిచ్చేను

చెప్పేరు. ఏంవంని?

"మొత్తానికి ఫైనలైజ్ చేసేను. వెధవ యింటిగొడవ. ప్రాణం హాయిగావుంది" అన్నారు.

"డబ్బు బేంకులోపడెయ్యకపోయేరా?" అన్నాను నేను. అమ్మిన బంగారం తల్చుకుంటూ. నేను అమ్మిన రేటుకి మూడింతలైంది యిప్పుడు ధర. ఆఖరికి వడ్డాణం చెడగొడితే ఉంగరం వచ్చిందన్నట్లయింది.

ఫెళ్ళున నవ్వేరు

నవ్వటం అయిపోయేక "మొత్తానికి ఆడగుణం పోలేదు సుమా నీకు. నీకు నేను మేనమావని. నా పోలికా రాలేదు నాతో పాతికేళ్ళు కాపరంచేశావు. సావాసదోషమూ అబ్బలేదు.... పాపం! అతనిదగ్గర అయిదు వేలకి కొంచెం అటో, యిటో ఉందిట. ఏం చేస్తాం? అతనూ మనలాంటి సంసారే. ముందు ఆ డబ్బు ఆ సొసైటీవాళ్ళమొహాన పారేస్తానన్నాడు. మనపేర వున్న ఇంటికి అతన్ని డబ్బు కట్టమనడం ఎంత యిన్సల్ట్? అంచేత అతని పేర ట్రాన్స్‌ఫర్ చేశేను. మన డబ్బు నిదానంగా నెలకింత అని తీర్చేస్తాట్ట పాపం. సమానికి యివ్వవలసిన వాళ్ళు యివ్వలేదుట" అన్నారు కాళ్ళూపుతూ

చెప్పొద్దూ ఆ కాళ్ళు విరగ్గొట్టేస్తే అనిపించింది అరక్షణం.

ఇది జరిగి చాలా ఏళ్ళైంది. ఆమధ్య మనసు పుండబట్టక డబ్బు సంగతి యెత్తితే "యిస్తాడులెద్దూ. అ స్తమానూ అలా తోపేస్తే ఎలా? అసలు మనిషి గుణం డబ్బుదగ్గరే తెలుస్తుంది. గవర్నమెంటు దగ్గర్నుంచి ఎరియర్సు రావాలిట. రాగానే యిస్తాడు. అసలు మన యింటికి రావాలంటేనే... ఉహుం... యిదైపోతున్నాడు తెలుసా. సుందరమ్మగారు ఏవంనుకుంటున్నారో ఏం ఏంటో నని" అంటున్న ఆయన్ని ఏవంనగలను?

"దేవుడికో నమస్కారం పెట్టి పూసుకో" అంది మా అమ్మ.

"అదికూడా యెందుకూ? దండుగ" అన్నారు పిల్లలు.


ఇంతకీ దేవుడు మాత్రం ఏం చేస్తాడు నా పతిదేవుడ్ని?

అందరి సంగతీ నాకు తెలీదు కాని, మా విషయంలో మాత్రం ఇల్లు మా వాటన్నట్లు డెడ్ కాపిటలే అయింది. ★

---

ఒక లెక్కల మాష్టారు తన నలుగురు చిన్న పిల్లలను ఎప్పుడూ దగ్గరకు తీసి లాలించలేదు. ఓసారి వాళ్ళావిడ పక్కింటికి పత్తనానికి వెళ్తూ పిల్లల్ని అప్పగించి జాగ్రత్తగా చూడమని చెప్పి వెళ్ళింది. మేష్టారుకి యిష్టం లేకపోయినా తప్పలేదు వాళ్ళతో అవస్థ.

భార్య పేత్తనానికి వెళ్ళి తిరిగి రాగానే ఆమెకు ఒక చీటీ అందించాడు- అందులో



విడిసే కళ్ళు 16 సార్లు తుడచాను జోళ్ళ తాళ్ళను 21 సార్లు ముడిచేశాను. ఒకొక్క బూరా వూదగా నగటున 16 సెకండ్ల కాలం పేలకుండా వుంది. రోడ్డు మీదకి పరిగె తివెళ్ళ వద్దని 36 సార్లు వారించాను. వాళ్ళు పరుగె త్తిపోయి రోడ్డు మీద ఆడుకుంటామని 36 సార్లు మారాం చేశారు. ఇంక పళ్ళీ పిల్లలతో గడపడానికి ఇలాటి ఆదివారం '౦'.

(హాస్యం వైదేశికం)

---

